రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం


సదుం: మోటార్లు పంపిణీ చేస్తున్న పెద్దిరెడ్డి


రొంపిచెర్ల : గడ్డి కత్తిరింపు యంత్రాలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ

సోమల: రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని ఎంపీపీ ఈశ్వరయ్య అన్నారు. వైఎస్సార్ జలకళ పథకం కింద మండలంలో మొట్టమొదటి లబ్ధిదారుడు జగన్మోహన్(ఆంధ్రజ్యోతి రిపోర్టర్)కు బోరు మంజూరైంది. ఇప్పటికే బోరు వేశారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు అతనికి మోటారు, పైపులు, స్టార్టర్ మొదలైనవి అందజేశారు. ఎంపీపీతోపాటు ఏఎంసీ మాజీ చైర్మన్ నాగేశ్వరరావు మాట్లాడారు. పార్టీలు, కులాలకు అతీతంగా పథకాల ఫలాలను తమ ప్రభుత్వం అందజేస్తోందన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ రమణయ్య, ఇన్‌చార్జి ఎంపీడీఓ నాగరాజ, ఏపీఓ దినకర్‌బాబు, పంచాయతీ కార్యదర్శులు సుధాకర్ కుమార్, దివ్యభారతి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు 'జలకళ' మోటార్లు, పంపుసెట్లు పంపిణీ
సదుం: రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి అన్నారు. జలకళ పథకంలో భాగంగా గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమల, సదుం మండలాల్లోని నలుగురు రైతులకు రూ. 8 లక్షల విలువ చేసే బోరు మోటార్లు, పంపు సెట్లను పెద్దిరెడ్డి పంపిణీ చేసి మాట్లాడారు. రైతులను ఆదుకునేందుకే జలకళ పథకం కింద ప్రభుత్వం ఉచితంగా బోర్లను డ్రిల్లింగ్ చేసి, మోటార్లు ఇస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్లప్ప, ఏపీడీ శ్రీనివాసులు, కో–ఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, ఏఎంసీ వైస్ చైర్మన్ శివారెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, నాయకులు బాబురెడ్డి, పుట్రాజు, మోహన్‌రెడ్డి, ఎల్లారెడ్డి, ఆనందరెడ్డి, వెంకటస్వామి, ఏపీఓ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

తోపుడుబండ్ల వ్యాపారులకు సోలార్ లైట్లు..
సదుం: మండల కేంద్రంలో తోపుడు బండ్ల వ్యాపారులకు గురువారం సోలార్ లైట్లను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి పంపిణీ చేశారు. చిరు వ్యాపారులకు ప్రభుత్వం చేయూతనిస్తోందని ఆయన చెప్పారు. మండలంలో 69 మందికి సోలార్ లైట్లు మంజూరయ్యాయని ఎంపీడీఓ వరప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్లప్ప, వైస్ సర్పంచ్ బాబురెడ్డి, నాయకులు పుట్రాజు, ఇమ్రాన్, శివారెడ్డి, చిన్నరమణ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై పాడి రైతులకు గడ్డి కోత యంత్రాలు..
రొంపిచెర్ల: సబ్సిడీపై గడ్డి కోత యంత్రాలను పాడి రైతులకు ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి గురువారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ, మండలానికి రెండవ విడత 24 గడ్డి కత్తిరింపు యంత్రాలు వచ్చాయన్నారు. మార్కెట్‌లో ఒక యంత్రం విలువ రూ.33,970 చేస్తుందన్నారు. రైతు రూ.20,382 చెల్లిస్తే ప్రభుత్వం రూ.13,588 సబ్సిడీ ఇస్తుందన్నారు. ఒక ఆర్‌బీకేకు మూడు యంత్రాల చొప్పున 8 ఆర్‌బీకేలకు యంత్రాలు వచ్చాయని తెలిపారు. ఇంకనూ యంత్రాలు కావాల్సిన రైతులు దరఖాసు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి శ్రీధర్, సింగిల్‌విండో అధ్యక్షుడు దేవులపల్లె హరినాథరెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, సర్పంచులు ఇబ్రహీంఖాన్, నాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు కోటా వెంకటరమణ, సూర్యనారాయణ రెడ్డి, శ్రీనాధనాయుడు, విజయభాస్కర్ రెడ్డి, కరీముల్లా, భాస్కర్ రెడ్డి, అమరనాధరెడ్డి, పరంధామనాయుడు పాల్గొన్నారు.


సోమల : మోటారు, పైపులు, స్టార్టర్ మొదలైనవి అందజేస్తున్న ఎంపీపీ ఈశ్వరయ్య

గురజాడ..మన వెలుగుజాడ


పెద్దపంజాణి : గురజాడ అప్పారావు జయంతి వేడుకల్లో టీచర్లు, విద్యార్థులు

పెద్దపంజాణి: మండలంలోని నాగిరెడ్డిపల్లె ఎంపీయూపీ పాఠశాలలో గురువారం గురజాడ అప్పారావు జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హెచ్‌ఎం బాబు రెడ్డి మాట్లాడుతూ, గురజాడ తెలుగువారి వెలుగుజాడ అని, ఆయన రచనలు కన్యాశుల్కం, పూర్ణమ్మ గేయాలు ఆనాటి సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి ఆయుధాలుగా ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాయన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పూలతో చేసిన 'గురజాడ మన వెలుగుజాడ' అనే అక్షరాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీనాక్షి, మాధవన్, ఆంజప్ప, వాణిశ్రీ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పలమనేరులో..
పలమనేరు: రాజుల ఆస్థానాలలో రాజుల చుట్టూ తిరిగిన సాహిత్యాన్ని ప్రజల మధ్యకు తీసుకొచ్చిన వెలుగుజాడ గురజాడని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు తులసీనాథం నాయుడు పేర్కొన్నారు. గురువారం స్థానిక కళామందిరంలో గురజాడ అప్పారావు 161వ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆయన మాట్లాడారు. మూఢ నమ్మకాలు సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమయంలో తన కలంతో ప్రజలను చైతన్యం చేసిన మహనీయుడు గురజాడ అని స్మరించారు. కన్యాశుల్కం నాటికలో గురజాడ సృష్టించిన పాత్రలు ఇప్పటికీ సజీవంగా ఉన్నాయన్నారు. నేటి తరం రచయితలు, కవులు గురజాడను ఆదర్శంగా తీసుకొని సాంఘిక దురాచారాలపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే రచనలు చేయాలన్నారు. అనంతరం పిల్లలకు గురజాడ రచనలను పరిచయం చేశారు. కార్యక్రమంలో పుష్ప, ధనుంజయ, శివశంకర్, చంద్రశేఖరయ్య పాల్గొన్నారు.


పలమనేరులో నిర్వహిస్తున్న గురజాడ జయంతి

సీసీ రోడ్డు పనులకు భూమి పూజ

వి.కోట: మండలంలోని జవునిపలె పంచాయతీ కేంద్రంలో సీసీ రోడ్డు పనులకు గురువారం ఎంపీపీ యువరాజు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, కొన్నేళ్లుగా జవునిపల్లెకు సరైన రోడ్డు లేక గ్రామస్తులు ఇబ్బందులు పడేవారని, సీసీ రోడ్డు ఏర్పాటుతో ఇక ఇక్కట్లు ఉండవన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భారతమ్మ, చలపతి, ఎంపీటీసీ శివరంజని, వైస్ సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపన
మండలంలోని ఎస్.బండపల్లె పంచాయతీ ఎస్సీ కాలనీలో టీటీడీ శ్రీవాణి ట్రస్ట్, సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ గంగమ్మ ఆలయం నిర్మించారు. గురువారం ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ యువరాజు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు పాల్గొన్నారు.


భూమిపూజ చేస్తున్న ఎంపీపీ యువరాజు

'జగనన్న ఆరోగ్య సురక్ష'పై అవగాహన

కుప్పం రూరల్: కుప్పం మున్సిపాలిటీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వలంటీర్లు, ఏఎన్‌ఎంలు, వైద్య సిబ్బంది పగడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ ఆదేశించారు. గురువారం కుప్పం మున్సిపల్ క్యాంప్ కార్యాలయంలో వలంటీర్లు, వైద్య సిబ్బందికి జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. వలంటీర్లు వారికి కేటాయించిన 50 ఇళ్లకు వైద్య సిబ్బందితో వెళ్లి, ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకుని నమోదు చేయాలన్నారు. దీనిని నిర్లక్ష్యం చేయరాదన్నారు. కార్యక్రమంలో డాక్టర్ దీప్‌కుమార్, సచివాలయ అడ్మిన్ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.


జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ సుధీర్

ఉపకరణాల పంపిణీకి లబ్ధిదారుల ఎంపిక

కుప్పం రూరల్: కుప్పం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ప్రత్యేక ప్రతిభావంతులకు గురువారం ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. గుడుపల్లె, శాంతిపురం, కుప్పం మండలాల నుంచి పెద్ద ఎత్తున ప్రత్యేక ప్రతిభావంతులు హాజరయ్యారు. వీరిలో 50 మందికి ఉపకరణాలు అవసరమని గుర్తించినట్లు ఎంఈఓ మహబూబ్‌బాషా చెప్పారు. ఐదుగురికి వీల్‌చైర్స్, మరో ఐదుగురికి రొటేటర్ చైర్, ఇద్దరికి ట్రై సైకిల్, 8 మందికి సీసీ చైర్, 30 మందికి వినికిడి యంత్రాలు అవసరమని వైద్యులు సిఫార్సు చేశారు. వీరికి త్వరలో ఉపకరణాలు ఇస్తామని ఎంఈఓ తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు మధుమోహన్, దేవ, ఇర్షాద్, ఉపాధ్యాయులు పూర్ణ, అన్బు, సహిత, సురేష్, నాగరాజు, ప్రభ పాల్గొన్నారు.


ప్రత్యేక ప్రతిభావంతులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మండలానికి వచ్చిన కాణిపాక ప్రచార రథం


కాణిపాక ప్రచార రథం

వి.కోట: కాణిపాక వినాయకస్వామి ప్రచార రథం గురువారం పట్టణానికి చేరుకుంది. పలు గ్రామాల్లో ప్రచారం అనంతరం పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం వద్దకు చేరిన ఈ రథంలో ప్రత్యేక పూజలు చేశారు. కాణిపాక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారికి నిర్వహించే ప్రత్యేక పూజలు, అభిషేకాలు, వాహన వివరాలతో పాటు దర్శన వివరాల సమాచారంతో ఉన్న కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేస్తూ రథం ముందుకు సాగింది.


రామకుప్పం : గోపూజ చేస్తున్న అర్చకులు

ఘనంగా గోపూజ
రామకుప్పం: కాణిపాక దేవస్థాన ధర్మ ప్రచార రథం గురువారం రామకుప్పానికి చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక శ్రీఅన్నపూర్ణాంబ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ ఆవరణలో వేదపండితులు గోపూజ చేశారు. ఆలయ సంస్థానకర్త సీతాపతి, ధర్మకర్త కోదండరెడ్డి, కాణిపాక ఆలయం, స్థానిక అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

మొక్కలు పంపిణీ

వి.కోట: పర్యావరణ పరిరక్షణకు అందరూ తమవంతు కృషి చేయాలని జూనియర్ కళాశాల చైర్మన్ అమరేంద్ర, నరేంద్ర విజ్ఞప్తి చేశారు. గురువారం గోనుమాకులపల్లె, బండపల్లె, మద్రిమాకులపల్లె, చిన్నశ్యామ, తెట్టు గ్రామాల్లో వివిధ రకాల పండ్ల, పూల మొక్కలను వారు రైతులు, ప్రజలకు ఉచితంగా పంపిణీ చేసి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణపై మానవాళి మనుగడ ఆధారపడి ఉందని, అందుకే అన్ని గ్రామాల్లోనూ ప్రజలకు మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

23న కంటి వైద్య శిబిరం

పుంగనూరు: పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఈనెల 23న ఉదయం 9 గంటలకు కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు సంఘ అధ్యక్షుడు చెంగారెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ, శంకర్ నేత్రాలయ వైద్యుల సౌజన్యంతో ఈ శిబిరం నిర్వహిస్తున్నామని, నేత్ర సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారు శిబిరంలో వైద్యసేవలు పొందాలని కోరారు.

తండాల్లో జోరుగా అభివృద్ధి పనులు

రామకుప్పం: మండలంలోని తండా గ్రామాల్లో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ తండా గ్రామాల్లో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా తండాల్లో మురుగు నీటి కాలువలు, సిమెంటు రోడ్ల నిర్మాణాలకు అవసరమైన నిధులను మంజూరు చేయించారు. పెద్దతండా పంచాయతీ పరిధిలో సర్పంచ్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో సిమెంటురోడ్లు వేశారు. చిక్కపల్లె తండాలో సర్పంచ్ నారాయణనాయక్ ఆధ్వర్యంలో మురుగు కాలువల నిర్మాణాలు పూర్తి చేశారు.

ఓపీఎస్ అమలు చేయాలని వినతి

చౌడేపల్లె: ఉద్యోగులకు జీపీఎస్ స్థానంలో ఓపీఎస్ విధానం అమలు చేయాలని ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు. గురువారం చౌడేపల్లె ఎంఆర్సీ కార్యాలయం వద్ద ఎంఈఓలు కేశవరెడ్డి, తిరుమలమ్మకు ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం మరోమారు పునఃపరిశీలించాలని కోరారు.

నేడు రాయలపేటలో మండల స్థాయి క్రీడలు

పెద్దపంజాణి: మండలంలోని రాయలపేట జెడ్పీ హైస్కూలులో శుక్రవారం అండర్–14, అండర్–17 విభాగాల్లో బాలబాలికలకు టెన్నికాయిట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నట్లు పీడీ హరి తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వీటిని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

23న వాహనాల వేలం

పలమనేరు: వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను ఈనెల 23న పట్టణంలోని ఎక్సైజ్‌స్టేషన్ వద్ద నిర్వహించనున్నట్లు సెబ్ సీఐ ఎల్లయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనేవారు ఆధార్ కార్డుతో రావాలని, నిర్ణీత సొమ్మును చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు.

నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

పెద్దపంజాణి: మండలంలోని నిడిగుంట జెడ్పీ హైస్కూలులో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం అండర్–14, అండర్–17 విభాగంలో మండల స్థాయి బాలబాలికలకు త్రోబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు మండలంలోని వివిధ స్కూళ్ల నుంచి సుమారు 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రతిభ చాటిన వారిని నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని హెచ్‌ఎం నౌషాద్ తెలిపారు. కార్యక్రమంలో పలువురు ఫిజికల్ డైరెక్టర్లు, వ్యాయామోపాధ్యాయులు పాల్గొన్నారు.


ఎంపికైన క్రీడాకారులతో ఉపాధ్యాయులు

పెండింగ్ వేతనాలు చెల్లించరూ!

పలమనేరు: పట్టణంలోని ఏరియా ఆస్పత్రి పారిశుద్ధ్య కార్మికులకు మూడునెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలని స్థానిక సీఐటీయూ నాయకులు గిరిధర్ గుప్త డిమాండ్ చేస్తూ ఆస్పత్రి వైద్యులు శారదకు వినతిపత్రం ఇచ్చారు. వేతనాలు సకాలంలో చెల్లించకపోవడంతో కార్మికులు కుటుంబ పోషణకు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో లోకేష్, జయమ్మ, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జన కోలాహలం

రొంపిచెర్ల: స్థానిక ముత్యాలమ్మగుడి వీధి, వినాయక నగర్‌లో వినాయక స్వామి విగ్రహాలను గురువారం బ్యాండు మేళాలతో ఊరేగించి చెరువులో నిమజ్జనం చేశారు. యువతీ యువకులు రంగులు చల్లుకుంటు వినాయకస్వామి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లారు. ప్రజలకు అన్నదానం చేసి ప్రసాదాలను పంపిణీ చేశారు.


వినాయకనగర్‌లో..

ఆన్‌లైన్‌లో సర్వే నంబర్లు మాయం!

- 'జగనన్న చెబుదాం'లో ఫిర్యాదు
- ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించిన రెవెన్యూ ఉద్యోగి?

రొంపిచెర్ల: తన భూములకు సంబంధించి ఆన్‌లైన్‌లో మూడు సర్వే నంబర్లను రెవెన్యూ సిబ్బంది మాయం చేశారని ఓ మహిళ లబోదిబోమంటోంది. బాధితురాలి కథనం..మండలంలోని పెద్దమల్లెల గ్రామ పంచాయతీ పెద్దినేనివారిపల్లెకు చెందిన లేట్ భాస్కర్ నాయుడు భార్య జయలక్ష్మి ఖాతా నంబరు 2981లో 12 సర్వే నంబర్లలో పట్టా భూమి ఉంది. ఈ ఏడాది జూన్‌లో 12 సర్వే నంబర్లు ఆమె ఖాతాలోనే ఉన్నాయి. అయితే ఆగస్టు 2న బ్యాంకులో పంట రుణం తీసుకునేందుకు ఆన్‌లైన్‌లో వన్–బీ తీసి చూడగా అందులో 9 సర్వే నంబర్లు మాత్రమే ఉండడంతో ఆందోళన చెందింది. దీంతో ఆగస్టు 14న ×జగనన్నకు చెబుదాం× కార్యక్రమంలో 1902 నంబరుకు ఫిర్యాదు చేసింది. (ఫిర్యాదు ఐడీ నంబరు చిత్తూరు 2023డి 8144783). ఆ తర్వాత సమస్యను పరిష్కరించినట్లు సెల్‌ఫోన్‌కు మెస్సేజ్ రావడంతో కంగుతింది. ఆమె సమస్యను పరిష్కరించకనే పరిష్కరించినట్లు స్థానిక రెవెన్యూ సిబ్బంది ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంతో అలా మెస్సేజ్ వచ్చినట్లు తెలిసింది. దీనిపై తహసీల్దార్ అమరనాథ్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు న్యాయం చేయలేదని బాధితురాలు ఆరోపించింది. ఇదలా ఉంచితే, ఆన్‌లైన్‌లో సర్వే నంబర్ల మాయం వెనుక ఓ వీఆర్వో పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు దీని నిగ్గు తేల్చాల్సి ఉంది.


జయలక్ష్మి

ఒరిజినల్ రికార్డులను పరిశీలించాలి
రైతు జయలక్ష్మి ఒరిజినల్ రికార్డులను పరిశీలించాల్సి ఉంది. ఆమెకు సమాచారం ఇచ్చినా రావడం లేదు. ఆమె వస్తే భూ రికార్డులను పరిశీలించి న్యాయం చేస్తాం. 1902లో ఆమె ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని ఆర్డీఓ రేణుక దృష్టికి కూడా తీసుకుని వెళ్లాం. రైతుకు న్యాయం చేయడానికి సిద్ధంగా ఉన్నాం.
–అమరనాథ్, తహసీల్దార్

24 నుంచి యూటీఎఫ్ స్వర్ణోత్సవ ప్రచారజాత

పుంగనూరు: యూటీఎఫ్ స్వర్ణోత్సవ ప్రచార జాతను విజయవంతం చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్‌నాయుడు పిలుపునిచ్చారు. గురువారం యూటీఎఫ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, అక్టోబర్ 1న విజయవాడలో స్వర్ణోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు నిర్ణయించామన్నారు. ఇందుకు సంబంధించి ఈ నెల 24న ఉదయం 8 గంటలకు పుంగనూరు నుంచి స్వర్ణోత్సవ ప్రచారజాత ప్రారంభమవుతుందని, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలన్నారు. జాతీయ విద్యావిధానం జీవో నంబరు7ను రద్దుకు యూటీఎఫ్ సమష్టి పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో శంకర్‌రెడ్డి, జీవీ.రమణ, జగన్‌మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, రమణ, చంద్రశేఖర్‌రెడ్డి, రెడ్డెప్ప, ఆంజప్ప, శంకర్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, శ్రీనివాసులు, కృష్ణంరాజు, నజీరుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సోమశేఖర్‌నాయుడు

క్లుప్తంగా

శరవేగంగా విద్యుత్ స్తంభాల ఏర్పాటు



చౌడేపల్లె: శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్ స్తంభాలు, వాలిపోయిన స్తంభాల స్థానంలో కొత్త స్తంభాల ఏర్పాటు పనులు జోరుగా సాగుతున్నాయి. గురువారం చౌడేపల్లె బస్టాండు ప్రాంతం, సోమల, పలమనేరు రోడ్డు మార్గాల్లో ఈ పనులు చేశారు. స్తంభాల మార్పు కోసం, లైన్ల మరమ్మతులు చేయాలని ఇటీవల ప్రజలు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తెచ్చారు. మంత్రి ఆదేశాలతో ట్రాన్స్‌కో ఏఈ రాజశేఖర్ పనులు ముమ్మరంగా చేయిస్తున్నారు.

హోటళ్లు, స్వీట్ స్టాళ్లలో తనిఖీ


స్వీట్ స్టాల్స్‌ను తనిఖీ చేస్తున్న ఆహార భద్రత అధికారులు

సదుం: సదుంలో హోటళ్లు, స్వీట్ స్టాళ్లను జిల్లా ఆహార భద్రత అధికారి నాగేంద్రబాబు గురువారం తనిఖీ చేశారు. ఆహార పదార్థాల తయారీకి ఉపయోగించే వంటనూనెలు, సరుకులను పరిశీలించి శాంపిల్స్ తీసుకున్నారు. ఆహార పదార్థాలు విక్రయించే వ్యాపారులు లైసెన్సులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. త్వరలో వ్యాపారులకు సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తామన్నారు. ఈ తనిఖీలో శాంపుల్ అధికారి నాగరాజు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి వితరణ


అధ్యాత్మిక గ్రంథాలను అందజేస్తున్న దాత

పలమనేరు: స్థానిక శాఖా గ్రంథాలయానికి స్థానిక ప్రబోధానంద కమిటీ నిర్వాహకులు భగవద్గీతతో పాటు పలు అధ్యాత్మిక గ్రంథాలను అందజేశారు. ప్రజల్లో దైవభక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో తాము ఇలాంటి సేవా కార్యక్రమాలను చేస్తున్నట్టు దాత భాస్కర్ తెలిపారు. లైబ్రేరియన్ హేమంత్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యాసామగ్రి వితరణ


విద్యాసామగ్రి అందుకున్న పిల్లలతో సీతారామయ్య

పలమనేరు: పట్టణంలోని విద్యానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పట్టణానికి చెందిన శ్రీపురం సీతారామయ్య నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, వంట నిర్వాహకులకు భోజనం తట్టలు, వంటకు సంబంధించిన వాటిని గురువారం వితరణ చేశారు. ఆయనకు హెచ్‌ఎం జయంతి కృతజ్ఞతలు తెలిపారు.

టీచర్స్ కాలనీలో వినాయకుడికి ప్రత్యేకపూజలు


పూజలు చేస్తున్న కాలనీ వాసులు


చౌడేపల్లె: స్థానిక టీచర్స్ కాలనీలో వినాయకుడి ప్రతిమకు కాలనీ వాసులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. యువత డ్యాన్స్ హంగామా అలరించింది

ఈఓపీఆర్డీగా లక్ష్మీదేవి



సోమల: మండల పంచాయతీల విస్తరణాధికారి(ఈఓపీఆర్డీ)గా లక్ష్మీదేవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఇన్‌చార్జి ఎంపీడీఓ నాగరాజును మర్యాద పూర్వకంగా కలిశారు. ఆమె మాట్లాడుతూ, తాను గంగవరం మండలంలో గ్రేడ్–1 పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై ఇక్కడికి వచ్చినట్టు చెప్పారు. ప్రజల సహకారంతో పంచాయతీల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

పుష్పాలంకరణలో బొజ్జ గణపయ్య



పలమనేరు: పట్టణంలోని ఏఎంసీ మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాన్ని నిర్వాహకులు గురువారం పలు రకాల పుష్పాలతో అలంకరించారు. పలువురు పూజలు చేశారు.